ఉద్యమవార్తలు

# కోవిడ్-19 - సామాజిక కార్యక్రమాలు

## తూర్పుగోదావరి

కరోనా వ్యాప్తి నిరోధానికి కేంద్రప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించిన నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన వారు, ఏవిధమైన సహాయం లభించని పేద కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్రశాఖ ఇచ్చిన పిలుపు అందుకొని తూర్పుగోదావరి జిల్లాశాఖ పెద్దఎత్తున సహాయక కార్యక్రమాలు నిర్వహించింది.

ఎవరినీ చేయిజాచి అడగకుండానే బాధితులకు సహాయం చేద్దామని ఇచ్చిన పిలుపు అందుకొని పలువురు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా విరాళాలు అందజేసారు. ఈ విధంగా 4559 మంది దాతలు ఇచ్చిన రూ. 36,84,881 విరాళంతో జిల్లా నలుమూలలా 33,050 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పళ్ళు, ఆహారసామాగ్రి అందజేయడం జరిగింది. మరోవైపు కరోనా విధులలో నిమగ్నమైన పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, పోలీసు, వైద్య సిబ్బందికి సైతం శానిటైజర్లు, మాస్కులు పంపిణీచేసారు. ఈ కార్యక్రమాల సమాహారాన్ని మీ ముందుంచుతున్నాము.

### సఖినేటిపల్లి మండల శాఖ




మండల శాఖ పిలుపు మేరకు స్పందించిన ఉపా ధ్యాయులు రూ॥85,000/- విరాళములు అందించారు. మండలంలోని నిరుపేద కుటుంబాలు 260 మందికి కిరాణా మరియు కూరగాయలు అందించాము. ఈ కార్యక్రమాలలో మండల శాఖ అధ్యక్షులు జి.రాజబాబు, ప్రధానకార్యదర్శి పి. సూర్యచంద్రరావు, రాష్ట్రకౌన్సిలర్ యన్. విశ్వనాథ్, డి.జగదీష్‌కుమార్, టి.చిట్టిబాబు, యం. జాన్‌డేవిడ్, కె.బాలకృష్ణ, యం. సత్యన్నారాయణ, ఒ. వరలక్ష్మి, బి. నాగమల్లేశ్వరరావు, యం. రాకేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

### మలికిపురం మండల శాఖ

మలికిపురం మండలశాఖ తొలి విడతగా రూ.॥60000/-లతో 250 కుటుంబాలకు కిరాణా, తదుపరి కేశనపల్లి హైస్కూలు వారి సహకారంతో భోజనాలు అందించారు. మేజర్‌పంచాయితీలకు శానిటైజర్స్, మాస్కులు, మేడే రోజున పోలీసు వారికి శానిటైజర్స్, మాస్కులు అందిచారు.



ఈ కార్య క్రమాలలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె. లత, డి.ప్రేమసుజాత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినీడి శ్రీనివాస్, కె.సునీల్‌బాబు, బి.మూర్తి, సి.హెచ్. జయప్రకాష్, కె.శ్రీదేవి, కృష్ణకుమారి, సి.హెచ్. రత్నకుమార్, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### రాజోలు మండల శాఖ



రాజోలు మండల శాఖ కరోనా లాక్‌డౌన్ బాధితుల సహాయార్థం 209 మంది ఉపాధ్యాయుల నుండి రూ॥105500/-లు విరాళం సేకరించింది. ఏప్రిల్ 8న మైక్ ద్వారా మండలంలో అవగాహన కల్పిస్తూ, యం.ఆర్.ఓ, యం.ఈ.ఓ, యం.డి.ఓ, పి.డి, పి.ఇ.టి, ఆర్.టి.సి వారికి, 16 సచివాలయాలలోని సిబ్బందికి 450 శానిటైజర్లు, 500 మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. ఏప్రిల్ 9న యం.ఎల్.సి శ్రీ ఐ.వి గారి చేతుల మీదుగా 300 కుటుంబాలకు కిరాణా, కూరగాయలు ప్యాకెట్లను నిరుపేద కుటుంబాలకు పంచినారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి. శ్రీనివాస్, డి. సత్యన్నారాయణ, జిల్లా కార్యదర్శి జి.వి.రమణ, సి.హెచ్. దుర్గాప్రసాద్, కె.రాజబాబు, యన్.సిహెచ్.జ్యోతి, ఏ. కాశీవిశ్వేశ్వరరావు, బి.రాచయ్య, ఏ.సత్తిబాబు తదితరులు పాల్గొనినారు.

### మామిడికుదురు మండల శాఖ

మామిడికుదురు మండల శాఖ ఆధ్వర్యాన కరోనా నేపథ్యంలో 83 మంది ఉపాధ్యాయుల నుండి రూ॥47,300/-లు విరాళాలు సేకరించి రూ.200/-లు విలువ కల 225 కిరాణా మరియు కూరగాయల ప్యాకింగ్‌లు సిద్ద చేసుకొని వివిధ గ్రామాలలోని నిరుపేద కుటుంబాలకు అందించడం జరిగింది. పోలీసు వారికి,

సచివాలయ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు మాస్కులు శానిటైజర్లు పంచడం జరిగింది.




ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఏ. కొండయ్య, కె.శ్రీనివాసు, యం.ఈ.ఓ శ్రీప్రసాదరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినేని శ్రీనివాస్, సి.హెచ్. కేశవరావు, టి.ఆర్.కె. గణపతి, బి.పెద్దిరాజు, యన్. వరలక్ష్మి, కె.వి.యన్ రాజు, పి.యస్. సాయిబాబు, సిహెచ్. వి. రామ్‌ప్రసాద్, యం. సత్యనారాయణ, యస్.ఎల్.యన్, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

### పి. గన్నవరం మండల శాఖ



నిరుపేద కుటుంబాలకు సహకరించాలి అనే ఉద్దేశంతో మండల శాఖ ఇచ్చిన పిలుపు అందుకొని 97 మంది ఉపాధ్యాయులు రూ॥66,000/-లు అందించారు. మండలంలోని 10గ్రామాలలో కల 320 నిరుపేద కుటుంబాలకు కిరాణా మరియు కూరగాయలు అందించారు. మండలస్థాయి కార్యాలయాలలోని ఉద్యోగసిబ్బందికి, 22 గ్రామసచివాలయాల సిబ్బందికి శానిటైజర్‌లు, మాస్కులు పంచారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అధ్యక్షులు యస్.జ్యోతిబసు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. శివరామకృష్ణ, జి. శ్రీనివాసు, జిల్లా కార్యదర్శి కె. సురేష్‌కుమార్, వై.బాలాజి, వి.రత్నం, పి.ఆర్.కె.సాయిబాబు, జి.వి.యం.యం.యస్.గుప్తా, కె.రవికుమార్, యన్. ఏడుకొండలు, డి.రామకృష్ణ, మి. ఏడుకొండలు, కట్టిరవి కుమార్, కె.శ్రీనివాస్, డి.వి.యస్.యస్.యన్ రాజు, డి.బాలయ్య, డి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపేట మండల శాఖ

కరోనా నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు ప్రతి కార్యకర్త కనీసం రెండు కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో సుమారు 64,000 రూపాయలను విరాళాలు సేకరించి పారిశుధ్య కార్మికులకు, వైద్య సిబ్బందికి మాస్కులు, శానిటైజర్లు, గ్లౌజులు అందించడం జరిగింది. సుమారు 220 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీచేయుట జరిగింది. పలివెల మోడేకుర్రు గ్రామాలలో కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యస్. జ్యోతిబసు, జిల్లా కార్యదర్శి వై. మురళి, మండల అధ్యక్ష, కార్యదర్శులు యం.వి.వి. సత్యనారాయణ, టి.విజయకృష్ణ మరియు జిల్లా, మండల నాయకులు కె.శ్రీనివాస్, యస్. విజయ్‌కుమార్, జి.ప్రసాద్, యం.రవి, కె.రామాంజనేయులు, జి.రామ్‌కుమార్, బోడే మూర్తి, జె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఆత్రేయపురం మండల శాఖ



కరోనా విపత్తు సమయంలో మండల శాఖ రూ.74,000/-లు విరాళాలు సేకరించి పారిశుధ్యకార్మికులకు, సంచార కుటుంబాలకు, వలస కార్మికులకు రూ॥500/-లు విలువ చేసే నిత్యావసరాల కిట్‌లను 140 కుటుంబాలకు అందించడం జరిగింది. పోలీస్, వైద్య సిబ్బందికి శానిటైజర్లు, మాస్కులు అందించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు యస్. జ్యోతిబసు, మండల అధ్యక్ష, కార్యదర్శులు యం.బి.వి. రమణ, వై.యస్.వి.వి.యన్. యస్. ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అమలాపురం మండలశాఖ



రాష్ట్రకమిటీ పిలుపు మేరకు కరోనా విపత్తు నేపథ్యంలో ఉపాధ్యాయుల నుండి సేకరించిన మొత్తం విరాళాలు రూ.61,916/

-లు. ఈ సొమ్మును 4 విడతలుగా దాదాపు 450 కుటుంబాల వారికి అత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పోలీసు, పారిశుద్ధ్య కార్మికులు, ఆశావర్కర్లు, గ్రామవాలంటీర్‌లకు, గ్రామసచివాలయ సిబ్బందికి శానిటర్లు (500), మాస్కులు(300) అందజేయడం జరిగింది. మండలంలో 200 మంది సంచారజాతులు వారికి, మేడే రోజున 150మంది వలస కార్మికులకు ఆహారపాకెట్లు అందజేశారు. ఆయా సేవా కార్యక్రమాలలో మండల నుండి దాదాపు 38 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రావులపాలెం మండల శాఖ



కరోనా నేపథ్యంలో రాష్ట్ర జిల్లా కమిటీల పిలుపు మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో రూ॥ 90,500/-లు సేకరించి 12 గ్రామాలలోని 200 కుటుంబాలకు నిత్యావసరాలు, కూరగాయలు, కిట్‌లను పంపిణీ చేయడం జరిగింది. పారిశుధ్య కార్మికులకు, వైద్యసిబ్బందికి, పోలీసులకు శానిటైజర్లు, మాస్క్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో జిల్లా అధ్యక్షులు యస్. జ్యోతిబసు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.నిర్మలకుమారి, సిహెచ్. కృష్ణమూర్తి, జిల్లా ఆడిటర్ వై.వి.యస్.యన్. బాలాజి, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొనినారు.

### అంబాజీపేట మండల శాఖ ఆధ్వర్యములో



యుటిఎఫ్ సామాజిక స్పృహలో భాగంగా రాష్ట్ర, జిల్లా సంఘాల పిలుపు మేరకు కరోనా వైరస్ నేపథ్యంలో లాక్‌డౌన్ కారణంగా నిరుపేద కుటుంబాలను ఆదు కొనుటకుగాను మండల ఉపాధ్యాయుల నుండి విరాళాలు సేకరించడం జరిగింది. 32 మంది ఉపాధ్యాయులు రూ. 24,500/-లు విరాళములను ఇచ్చియున్నారు. ది.29-03-2020న మూడు గ్రామాలలో 400 మాస్కులు పంపిణీ చేయడమైనది. ది.03-04-2020న మొత్తం మండలంలోని 16 పంచాయితీలలో సచివాలయాల ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులకు, పోలీస్ సిబ్బందికి మరియు యం.ఆర్.సి సిబ్బందికి 200 బాటిల్స్ శానిటైజర్స్ మరియు మాస్కులు కొంతమందికి గ్లౌజస్ అందించడమైనది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.వి.రమణ, మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పి.ఏడుకొండలు, బి.మల్లిఖార్జున్, యం. రాంబాబు, పి.శ్రీనివాసరావు, బి.విజయకుమార్, వి.సత్యనారాయణ, బి.సత్యనారాయణ, చంద్రభాను, వి.యస్.యన్.మూర్తి తదితర ఉపాధ్యాయులు పాల్గొనినారు.

### అల్లవరం మండల శాఖ




అల్లవరం మండల శాఖ కరోనా వైరస్ నేపథ్యంలో యు.టి.ఎఫ్ సామాజికస్పృహలో భాగంగా బాధితుల సహాయార్థం మండలం నందలి ఉపాధ్యాయుల నుండి విరాళాలు సేకరించడం జరిగింది. 62 మంది ఉపాధ్యాయుల నుండి రూ॥39,720/-లు సేకరించారు. ఆ మొత్తంను 150 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందించారు. పంచాయితీ వాలంటీర్స్‌కు శానిటేషన్ వర్కర్స్‌కి మరియు పోలీస్ సిబ్బందికి మాస్కులు, శానిటైజర్స్, సబ్బులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.నాగేంద్రప్రసాద్, డి.వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్ యం.టి.వి. సుబ్బారావు, కె.సురేష్, జి.వి.రమణ, బి.శివకుమార్, కె.మోహనరావు తదితరులు పాల్గొనినారు.

### ఉప్పలగుప్తం మండల శాఖ




కరోనా వైరస్ వ్యాప్తి నిరోధానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, కరపత్రములు పంపిణీ చేశారు. వంగవరం, భీమనపల్లి గ్రామాలలో 110 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేశారు. పోలీసులు, వైద్య, పారిశుద్ధ్య, గ్రామసచివాలయ సిబ్బందికి శానిటైజర్స్, గ్లౌజులు, మాస్కులు అందజేశారు. ఆయా కార్యక్రమాలలో గౌరవాధ్యక్షులు బి.బి.ఆర్. ప్రసాద్, అధ్యక్షులు జి. సుబ్రహ్మణ్యం, ప్రధానకార్యదర్శి పి.వి.వి. విశ్వప్రసాద్, జి.వి.శ్రీనివాస్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయినవిల్లి మండల శాఖ



కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని 68 మంది ఉపాధ్యాయుల నుండి రూ॥38,500/-లు వసూలు చేయడమైనది. వాటితో మొదటి దశలో గ్రామ వాలంటీర్స్‌కు, ఆరోగ్యకార్యకర్తలకు, పోలీస్ సిబ్బందికి మొత్తం 210 మందికి శానిటైజర్స్ మరియు మాస్కులు అందించడమైనది. రెండవ దశలో 24 కుటుంబాలకు ఒక్కొక్కటి రూ.500/-లు విలువ గల నిత్యావసరాల సామగ్రి పంచ డమైనది. మూడవ దశలో 25 స్కావెంజర్స్ కుటుంబాలకు రూ॥200/-లు విలువ కలిగిన నిత్యావసర సామగ్రి ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో గౌరవ యం.ఎల్.సి. ఐ.వి, జిల్లా కార్యదర్శి పి. వెంకటేశ్వరరావు, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.బంగార్రాజు, జి.నాగరాజు, పి.మురుగేశ్వర రావు, బి.శ్రీనివాసరావు, యస్.నాగేశ్వర రావు, డి.శ్రీనివాసరావు, యం.రామకృష్ణ, కె.వరప్రసాద్, గంగాద్రి, అచ్యుత్, సునీల్, గోపాలకృష్ణ మొదలగువారు పాల్గొనినారు.

## కాట్రేనికోన మండల శాఖ




కరోనా విపత్తు నేపథ్యంలో కాట్రేనికోన మండల యుటిఎఫ్ శాఖ 81 మంది ఉపాధ్యాయుల నుండి రూ॥ 53,175/-లు విరాళాలు సేకరించి, 150 నిరుపేద కుటుంబాలకు 250 రూపాయల విలువ కల నిత్యావసర సరుకులను మరియు మండలంలో కల ఆశావర్కర్లకు, పోలీసు, వాలంటీర్లకు 100 శానిటైజర్స్, 200 మాస్కులు అందించడం జరిగింది. అదే విధంగా సీనియర్ యుటిఎఫ్ కామ్రేడ్ కంభంపాటి సూర్యనారాయణ మరియు సుబ్బలక్ష్మిగార్ల ఆర్థిక సహాయంతో 20 మంది విలేఖరులకు 250 రూపాయల విలువగల నిత్యావసర సరుకులను అందించడం జరిగినది. ఈ కార్యక్రమాలలో జిల్లా కోశాధికారి పి. వెంకటేశ్వరరావు మండల శాఖ ప్రధానబాధ్యులు పెద్దిరాజు, చంద్రసూర్యం, సిఐటియు నాయకులు దుర్గాప్రసాద్ తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ముమ్మిడివరం మండల శాఖ




కరోనా ప్రభావంతో సంఘం పిలుపు మేరకు నేటి వరకు ముమ్మిడివరం మండల కార్యకర్తలు 79 మంది ప్రకటించిన విరాళాల మొత్తం రూ॥46,611/-లు మూడు విడతల్లో 200 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు మరియు పోలీస్, వైద్య, ఆశావర్కర్లకు, అత్యవసర విధులు నిర్వర్తిస్తున్న వారికి మాస్కులు, సానిటైజర్స్, గ్లౌజెస్ గౌరవ యం.ఎల్.సి ఐ. వెంకటేశ్వరరావు గారిచే ప్రారంభించి పంపిణీ చేయడమైనది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జె. సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి టి. దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు కె.రాము ప్రధానకార్యదర్శి యస్. శ్రీనివాస్, ఆర్.బి.వి. రమణ, బుజ్జిబాబు, శరత్ తదితర కార్యకర్తలు, సి.ఐ.టి.యు నాయకులు యస్. సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఐ.పోలవరం మండల శాఖ



కరోనా ప్రభావంతో సంఘం పిలుపుమేరకు రూ.36,500।-లు రెండు విడతలుగా 100 కుటుం బాలకు నిత్యావసర వస్తువులు మరియు పోలీస్, వైద్య, ఆశా వర్కర్లకు అత్యవసర విధులు నిర్వర్తిస్తున్న వారికి మాస్కులు, శానిటైజర్స్, గ్లౌజెస్ గౌరవ యం.ఎల్.సి ఐ. వెంకటేశ్వరరావుగారిచే ప్రారంభింప జేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జె. సత్యనా రాయణ, జిల్లా కార్యదర్శి టి. దుర్గాప్రసాద్, కు.సం.సం డైరెక్టర్ రేవు అప్పల స్వామి, మండల అధ్యక్షులు ఏ. వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వెంకట్రాజు, సి.ఐ.టి.యు నాయకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరు మండల శాఖ



కరోనా నేపథ్యంలో ఆలమూరు మండల ఉపాధ్యాయుల నుండి విరాళాలు సేకరించి, దాదాపు 169 పేద కుటుంబాలకు మరియు ఇటుక బట్టీలలో పనిచేసే వలస కార్మికులకు నిత్యావసరాల కిట్‌లను పంపిణీ చేయడం జరిగింది. పారిశుద్ధ్య కార్మికులకు, మండల అధికారులకు శానిటైజర్లు, మాస్క్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యస్.జ్యోతిబసు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.వి. రాఘవులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.వి.వి.జి. యస్.యన్. మూర్తి, సి.హెచ్. తాతాజీ, నాయకులు బాపూజీ, భాస్కరరెడ్డి, రమణ, ఏ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**కపిలేశ్వరపురం మండల శాఖ**



కపిలేశ్వరపురం మండల శాఖ 45 మంది ఉపాధ్యాయుల నుండి రూ॥33,058/-లు విరాళాలు సేకరించి ఆరు విడతలుగా సహాయకార్యక్రమాలు చేపట్టింది. కాలేరు గ్రామంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, అంగర గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 35 మంది ఆరోగ్య కార్యకర్తలకు, వైద్యులకు భోజనాలు అందజేయుట జరిగింది. అంగర, పడమర ఖండ్రిక, కముజుకొంపలు, వెదురుమూడి గ్రామాల నందు ఇటుకల బట్టీల వద్ద నివాసం ఉన్న వలస కూలీల కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేసినారు.

ఈ కార్యక్రమాలను తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు యస్. జ్యోతిబసు గారు, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ డి.వి.రాఘవులుగార్లు ప్రారంభించగా మండల ప్రధానబాధ్యులు వి. రమేష్, ఎ. శ్రీనివాసరావు, యం. సత్యనారాయణ, యం. సూర్యనారా యణ మరియు తదితర నాయక, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మండపేట రూరల్ మండల శాఖ**




మండపేట రూరల్ మండల యూటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుండి రూ.॥36,000/-లు విరాళములను సేకరించినారు. వీటితో 14 గ్రామాలలో పనిచేస్తున్న 180 మంది పారిశుద్ధ్య కార్మికులకు, 30 మంది అత్యంత పేదకుటుంబాలకు ఒక్కొక్కరికి 180 రూ॥లు విలువ చేసే నిత్యావసర వస్తువులు అందించినారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా అధ్యక్షులు యస్.జ్యోతిబసు, రాష్ట్ర ఆడిట్ కమిటి సభ్యులు డి.వి.రాఘవులు, ప్రధానబాధ్యులు డి. శ్రీనివాసరావు, మైపాల త్రినాధరావు, గుడ్ల శ్రీనివాసరావు, ఆర్.యస్.యన్.మూర్తి, పి.బ్రహ్మయ్య, కె.కె. ప్రకాశరావు, జె.శివ న్నారాయణ, ఎస్. వీరభద్రరావు, వి.శ్రీనివాసరావు, టి.ప్రకాష్‌బాబు, యంఈఓ నాయుడు రామచంద్రరావు తదితరులు పాల్గొనినారు.

**రాయవరం మండలశాఖ**



కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో రాయవరం మండల శాఖ ఆధ్వర్యంలో 74 మంది ఉపాధ్యాయులు రూ॥76,000/-లు విరాళాలను సమర్పించినారు. మండలంలోని ఉపాధిలేని నిరుపేదలు, ఆటో డ్రైవర్లు తదితర 804 నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాలు, కూరగాయలను, పోలీసు, ఆరోగ్య, పారిశుద్ధ్య సిబ్బందికి శానిటైజర్లు, మాస్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో మండల నుండి దాదాపు 66 మంది కార్యకర్తలు, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం. విజయ్‌కుమార్, జి.మునిరెడ్డి, ఇతర నాయకులు కె. ఏడుకొండలు, యస్.ఏ.రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

**అనపర్తి మండల శాఖ**




కోవిడ్ లాక్‌డౌన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న వారికి సహాయార్థం 105 మంది ఉపాధ్యా యుల నుండి రూ॥1,05,000/-లు విరాళములను సేకరించినారు. వీటితో 100 మాస్కులు, గ్లౌజులు, సబ్బులను కొని పోలీస్, వైద్య, పంచాయితీ కార్మిక, గ్రామసచివాలయ సిబ్బందికి ఉచితంగా అంద జేసినారు. 933 మంది పాఠశాల విద్యార్థుల కుటుం బాలకు కూరగాయల కిట్లు అందజేశారు. 100 మంది నిరుపేదలకి భోజనాల ప్యాకెట్లు పంపిణీ

చేశారు. డ్యూటీలో ఉన్న పోలీస్, ఉపాధ్యాయులం దరకూ ఫ్రూటీలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి, అధ్యక్షులు పి.కాశివిశ్వ నాథరెడ్డి, ప్రధానకార్యదర్శి ఐ.వి.రమణ, వి.శ్యామ్‌సన్, గౌరవ అధ్య క్షులు వీరెడ్డి, ప్రధాన నాయకులు ప్రకాష్, శివరాం,శేఖర్, గాబ్రియేల్, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

**బిక్కవోలు మండల శాఖ**




బిక్కవోలు మండలంలో అన్ని గ్రామాలలో నిరుపేదలకు కూరగాయలు పంచిపెట్టడం జరిగింది. అంతే కాకుండా బిక్కవోలు మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని ఆశావర్కర్లకు ఆరోగ్యసిబ్బందికి మరియు పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ కిట్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాల నిర్వహణకు గాను మండలంలోని ఉపాధ్యాయులు రూ॥40,900/-లు విరాళములు ఇచ్చియున్నారు.

**రామచంద్రపురం పట్టణ శాఖ**

రామచంద్రపురం పట్టణ శాఖ ఆధ్వర్యంలో సామాజికస్పృహలో భాగంగా సేకరించిన విరాళాలు రూ॥40,000/-. వై.యస్.ఆర్ నగర్, జల్లి పేట యందు మొత్తం 300 కుటుంబాలకు , గొలుసుమిల్లి ప్రాంతంలో 15 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు రామచంద్రపుం మున్సిపల్ పాఠశాల యందు పనిచేయు చున్న స్వీపర్స్ 25 మందికి కూరగాయల కిట్స్ అందజేశారు. 125 మంది పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమాలలో మండల నాయకత్వంతో పాటు పలువురు కార్యకర్తలు పాలుపంచుకోవడమైనది.




**కె. గంగవరం మండల శాఖ**

తూర్పుగోదావరి జిల్లా కె. గంగవరం మండల శాఖ కరోనా విపత్తు నేపథ్యంలో విరాళాలను నగదు రూపేణా రూ॥31,500/-లు, వస్తు రూపేణా 24, 090/-లు మొత్తం రూ.॥55,590/-లు సేకరించి మొదటి విడతగా మండలంలోని అన్ని గ్రామాల పారిశుద్ధ్య కార్మికులకు సానిటైజర్‌లు, గ్లౌజులు, మాస్కు లు, సబ్బులుతో కూడిన 100 కిట్లను అందించినారు. రెండవ నుండి ఐదు విడతలుగా 228 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీచేశారు. 150 మంది యాచకులు, నిరుపేదలు, వృద్ధులకు బిర్యాని ప్యాకెట్లు పంచినారు. ఈ కార్యక్రమాలలో పి. వెంకటేశ్వరరావు, దాసరి శ్రీను, యం. ప్రదీప్ కుమార్, పి.గుణవంతుడు, బి.గోపాల కృష్ణ, పి.శ్రీనివాస్, డి.శ్రీరాజ, జె.ప్రేమ్‌కుమార్, యస్. రవి., జి.శారదాంబ, యం. రూప, పి.లక్ష్మినిర్మల తదితర ఉపాధ్యాయులు 30మంది పాల్గొనినారు.



**తాళ్లరేవు మండల శాఖ**

తాళ్లరేవు మండలంలో కరోనా బాధితులకు సహా యం కోసం మండలంలో 27 మంది ఉపాధ్యాయుల నుండి రూ.17000/-లు విరాళాలు సేకరించి కరోనా వలన ఇబ్బంది పడుతున్న 90 మంది పేద కుటుంబా లకు నిత్యావసర వస్తువులు పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మండల నాయకత్వంతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



**కాజులూరు మండల శాఖ**

కాజులూరు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న మరియు పనిచేసిన 165 మంది ఉపాధ్యాయులు ఇచ్చిన విరాళం మొత్తం రూ॥1,77,893/-లు మరియు చలపతి మాష్టారి మిత్రుల ద్వారా సేకరించబడిన విరాళం రూ. 1,15, 343/-లు మొత్తం రూ॥2,93,236/-లు వచ్చినది. మండలంలోని అన్ని పాఠశాలల్లో అనగా (ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత విద్య) చదువుతున్న తల్లిదండ్రులు లేని విద్యార్థుల కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువుల కిట్స్ (400 కిట్స్) మరియు కాకినాడలోని నిరుపేద కుటుంబాలకు (75 కిట్స్) పంపిణీ చేసారు. సానిటైజర్ మరియు మాస్క్‌లు ఇచ్చినారు. మరియు కాజులూరు లోని స్నేహహస్తం స్వచ్ఛంద సేవా సంస్థకు రూ.॥2056/-లు అందజేసారు. ఈ కార్యక్రమంలో యం.ఎల్.సి శ్రీ ఐ. వెంకటేశ్వరరావు (ఐవి), రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**కరప మండల శాఖ**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మరియు జిల్లా సంఘం పిలుపు మేరకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ వి.వెంకటేశ్వరరావు, శ్రీ పి.రాజబాబు మండలములో 59 మంది ఉపాధ్యాయుల నుండి రూ॥31,000/-లు ప్రజా సంఘాల నుండి రూ॥7500/-లు మొత్తం రూ॥38,500/-లు విరాళాలు సేకరించి ఉపాధి కోల్పోయిన కార్మికులకు 110 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసారు. పోలీసు సిబ్బంది వైద్య సిబ్బంది ఆశావర్కర్లు మొత్తం 130 మందికి శానిటైజర్స్, మాస్క్‌లు ఇచ్చినారు. వృద్ధాశ్రమం నందు పండ్లు పంచినారు.



**పెదపూడి మండల శాఖ**

కరోనా విపత్తు నేపధ్యంలో పెదపూడి మండల శాఖ పక్షాన సామాజికస్పృహలో భాగంగా మండలములో 69 మంది ఉపాధ్యాయుల నుండి రూ॥45,000/-లు విరాళాలు సేకరించి 14 గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న 50 మంది పారిశుద్ధ్య కార్మికులకు మాస్క్‌లు, శానిటైజర్లతో పాటు కూరగాయలు, నిత్యావసర సరుకులతో కూడిన కిట్స్ అందజేయడం జరిగింది. పెదపూడి పోలీస్ స్టేషన్ సిబ్బందికి మాస్క్‌లు, శానిటైజర్లు అందిచడం జరిగింది. మండలంలో కరోనా లాక్‌డౌన్ వల్ల ఉపాధి కోల్పోయిన 200 మంది నిరుపేద కుటుంబాలకు కూరగాయలు, నిత్యావసర సరుకులతో కూడిన కిట్స్ అందించడం జరిగింది.




**కాకినాడ రూరల్ మండల శాఖ**

కాకినాడ రూరల్ తరపున కరోనా బాధితులకు సహాయం కోసం మండలం నందలి ఉపాధ్యాయులను ఆర్థిక సహాయం కోరడం జరిగింది. ఉపాధ్యాయుల దగ్గర నుండి వచ్చిన మొత్తం విరాళాలు రూ॥ 50,000/-లు కరోనా వలన ఇబ్బంది పడుతున్న 120 మంది పేద కుటుంబాలను గుర్తించడం జరిగింది. వారిలో 60మంది పేద కుటుంబాలకు ముఖ్యంగా రేషన్‌కార్డు లేని వారికి మొదటి విడతగా సుమారు రూ॥309/- విలువగల నిత్యావసర వస్తువులు మరియు 60 మంది పేద కుటుంబాలకు రెండవ విడతగా సుమారు రూ॥269/-విలువ గల నిత్యావసర వస్తువులు పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ ప్రారంభించారు. జిల్లా సహాధ్యక్షులు టివివిజిఆర్.చక్రవర్తి , జిల్లా కార్యదర్శి నగేశ్, మండల గౌరవ అధ్యక్షులు యన్.గోవింద రాజులు, అధ్యక్షుడు వి.వెంకటరమణ, ప్రధానకార్యదర్శి ఏ.హరి, ట్రెజరర్ జి.జగన్నాథరావు, కె.అర్జునరావు, సీనియర్ ఉపాధ్యాయులు పర్సా సత్యనారాయణ, యన్.త్రినాథరెడ్డి, పి.మధుకుమార్, ఆర్.వి.వి. సత్యనారాయణ, స్థానిక సి.ఐ.టియు జిల్లా కమిటీ సభ్యులు మెడిసెట్టి వెంకటరమణ, రైతు సంఘం నాయకులు టి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొనినారు.




**సామర్లకోట రూరల్ మండల శాఖ**

సామర్లకోట రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో 92 మంది ఉపాధ్యాయుల నుండి సేకరించి రూ॥72,600/-లు విరాళములను సేకరించి మండలంలోని 35 గ్రామాలలోని 235 నిరుపేద కుటుంబాలను గుర్తించి 250 రూపాయల విలువ కలిగిన నిత్యావసర వస్తువులను అందచేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా ఆడిట్ కన్వీనర్ ఐ. ప్రసాదరావు, కె. సత్తిరాజు, సిఐటియు నాయకులు వీరబాబు, అధ్యక్ష, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు రామారెడ్డి, సీనియర్ నాయకులు బొజ్జ అశోక్, తాతబ్బాయి, జె.వి.వి నాయకులు ప్రసాద్ తదితరులతో పాటుగా 30 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**గోకవరం మండల శాఖ**

గోకవరం మండల శాఖ ఆధ్వర్యంలో కరోనా విపత్తు నేపథ్యంలో యుటిఎఫ్ కుటుంబ సభ్యులు 102 మంది ఇచ్చిన రూ॥73,856/ - విరాళాలతో గోకవరం మండలంలోని అన్ని గ్రామాలలో 300

కుటుంబాలకు ఐదు రకాల కూరగాయలు, 272 కుటుంబాలకు నిత్యవసర సరుకులు, పోలీస్, ఆర్‌టిసి, వైద్య తదితర సిబ్బంది 150పై మందికి ఓఆర్‌యస్ పాకెట్లు, ఫ్రూట్స్ మరియు పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లు, వలస కూలీలు, యాచకులు 130 మందికి భోజన ప్యాకెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అనిల్‌కుమార్, నాగభూషణం మరియు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.




**కోరుకొండ మండల శాఖ**

కరోనా విపత్తు నేపథ్యంలో యుటిఎఫ్ కుటుంబ సభ్యులు ఇచ్చిన విరాళాలతో కోరుకొండ మండలంలో సామాజికస్పృహతో కార్యక్రమాలు చేపట్టింది. దీనిలో భాగంగా ఏప్రిల్ 1 నుండి 4వ తేదీ వరకు రోజుకు 115మంది వలసకూలీలు, యాచకులు చొప్పున భోజనాలు ఏర్పాటు చేశారు. కరోనా వ్యాప్తినిరోధానికి కృషి చేస్తున్న వైద్య, పోలీసు, పారిశుద్ధ్య సిబ్బందికి మరియు సచివాలయ సిబ్బందికి 500 మాస్కులు అందజేశారు. కూలిపనులకు వెళ్లలేని 160 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఏప్రిల్ 28 నుండి 30 వరకు మండలంలోని వివిధ గ్రామాలలో రోజుకు 300 మందికి చొప్పున మూడు రోజులు పాటు900 మందికి వలస కూలీలు, నిరుపేద ముసలి మరియు యాచకులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో జిల్లా గౌరవాధ్యక్షులు టి.జి.వాషింగ్టన్, రాష్ట్ర కౌన్సిలర్ షరీఫ్, మండల శాఖ ప్రధానబాధ్యులు నాగిరెడ్డి, మోహన్, రమేష్‌కుమార్, భాస్కర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



**సీతానగరం మండలశాఖ**

సీతానగరం మండల శాఖ ఆధ్వర్యంలో కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో 85 మంది ఉపాధ్యా యులు రూ॥48,000/-లు విరాళాలను సేకరించి నారు. మండలంలోని 250 ఉపాదిలేని నిరుపేద కుటుంబాలకు నిత్యావసవస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో పూర్వ జిల్లా కార్యదర్శి ఆర్.పి. దేవవాణి, మండల శాఖ బాధ్యులు యస్. త్రిమూర్తులు, అరవాల రాజు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



**రాజమండ్రి రూరల్ మండలశాఖ**

కరోనా విపత్తు నేపథ్యంలో యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా శాఖ పిలుపు మేరకు రాజమండ్రి రూరల్ మండలంలో 90 మంది ఉపాధ్యాయులు ఇచ్చిన విరాళాలు రూ॥51,501/-లు. కొంతమూరు, కొలమూరు, గోదావరి గట్టున ఉన్న నిరుపేదలను ఎంపికచేసి 200 కుటుంబాలకు నిత్యావసరాలు, కూరగాయలు పంపిణీచేసినారు. పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్స్, రెవన్యూ సిబ్బందికి మొత్తంగా 50 మందికి మాస్కులు, శానిటైజర్స్, గ్లౌజులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమాలలో విద్యాశాఖాధికారి దిలీప్ కుమార్, అధ్యక్ష ప్రధానకార్యదర్శులు జనార్థన్, ప్రసాద్‌బాబు, నెహ్రూ, కిషోర్, బంగార్రాజు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **రాజమండ్రి రూరల్ మండలశాఖ** కరోనా విపత్తు నేపథ్యంలో యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా శాఖ పిలుపు మేరకు రాజమండ్రి రూరల్ మండలంలో 90 మంది ఉపాధ్యాయులు ఇచ్చిన విరాళాలు రూ॥51,501/-లు. కొంతమూరు, కొలమూరు, గోదావరి గట్టున ఉన్న నిరుపేదలను ఎంపికచేసి 200 కుటుంబాలకు నిత్యావసరాలు, కూరగాయలు పంపిణీచేసినారు. పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్స్, రెవన్యూ సిబ్బందికి మొత్తంగా 50 మందికి మాస్కులు, శానిటైజర్స్, గ్లౌజులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమాలలో విద్యాశాఖాధికారి దిలీప్ కుమార్, అధ్యక్ష ప్రధానకార్యదర్శులు జనార్థన్, ప్రసాద్‌బాబు, నెహ్రూ, కిషోర్, బంగార్రాజు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**కడియం మండల శాఖ**

యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా కమిటీ పిలుపుమేరకు కడియం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో దాదాపు పన్నెండు వందల కుటుంబాలకు కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అన్ని గ్రామాలలో సచివాలయ సిబ్బందికి, వైద్య సిబ్బందికి మరియు పోలీసు సిబ్బందికి మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. కడియం గ్రామంలోని పారిశుద్ధ్య సిబ్బందికి రెండు రోజులపాటు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు గాను మండలంలోని 60 ఉపాధ్యాయులు 42వేల

రూపాయలు విరాళం అందించారు. సహాయ కార్యక్ర మాలలో జిల్లా కార్య దర్శి ఇ.వి.యస్.యస్. ప్రసాద్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనంద్, బంగారునాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ రత్నకుమారి, నాగేంద్ర, చిలుకూరు శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు.



**గండేపల్లి మండల శాఖ**

కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో మండల శాఖ ఉ పాధ్యాయుల నుండి విరాళములను సేకరించి మండ లంలోని పారిశుద్ధ్య, నిరుపేద కుటుంబాలు దాదాపు 80వరకు నిత్యావసర సరుకులు, కూరగాయలు 280రూపాయలు విలువచేసే కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మండలం నుండి దాదాపు 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**రాజానగరం మండల శాఖ**

యుటిఎఫ్ రాజానగరం మండల శాఖ ఆధ్వర్యంలో లాక్డౌన్ సందర్భంగా 72మంది ఉపాధ్యాయులు రూ॥71,500/-లు విరాళంగా ఇచ్చినారు. దీనిని నాలుగు విడతలుగా కార్యక్రమాలను నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాలలో 250 కుటుంబాలకు 400 రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులు, కూరగాయల కిట్స్ రాజమహేంద్రవరం, లాలాచెరువు, స్పిన్నింగ్ మిల్ కాలనీ, రాజానగరం మండలం సూర్యారావుపేట, భూపాలపట్నం, సీతారాంపురం గ్రామం తదితర ప్రాంతాలలో ఆయా కుటుంబాల వారికి అందించినారు. రాజానగరంలోని పారిశుద్ధ్య కార్మికులు, ఆశావర్కర్లు, 104 సిబ్బంది మరియు పోలీసులకు శానిటైజర్, కొబ్బరి నూనె, సబ్బులు, మాస్కులు కల కిట్లు 350 మందికి పంచుట జరిగినది. ఈ కార్యక్రమాలలో యస్.టి.ఎఫ్.ఐ జాతీయ కార్యదర్శి యం. అరుణకుమారి, జిల్లా కార్యదర్శి రూపస్‌రావు, ఏవియస్, దయానిధి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**రంగంపేట మండలశాఖ**

రంగంపేట మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుండి రూ॥1,38,300/-లు జేకరించడం జరిగింది. ఈ విరాళములతో మండలంలోని 22 గ్రామాలలో సుమారుగా 2000 కుటుంబాలకు ఎనిమిది రకాలైన కూరగాయలు పంచడం జరిగింది. అలాగే మండలంలో వివిధ గ్రామాలలో పనిచేస్తున్న 50మంది పారిశుద్ధ్య కార్మికులకు ఒక్కొక్కరికి రూ॥200/-లు విలువ చేసే నిత్యావసర వస్తువులు అందించటం జరిగింది. అంతే కాకుండా మండలంలో 4 అత్యంత పేద కుటుంబాలకు 21 రకాలైన సుమారుగా రూ॥1000/-లు విలువ చేసే నిత్యావసర సరుకులు పంచడం జరిగింది. ఈ కార్యక్రమాలు జిల్లా మహిళా సహాధ్యక్షురాలు విజయగౌరి సారథ్యంలో జరుగగా, గారపాటి వెంకటేశ్వర్లు, నాగరాజు, అనిల్, శ్రీనివాసరావు, మద్దిపాటి వెంకట్రావు, ఆనంద్, శంకర్, మూర్తి, సునీల్, వీర్రాజు, విజయ్‌బాబు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



**జగ్గంపేట మండల శాఖ**

కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో 67 మంది ఉపాధ్యాయులు ఇచ్చిన రూ॥42,000/-ల విరాళము లతో మండలంలోని అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్నభోజన నిర్వాహకులకు ఒక్కొ కుటుం బానికి 250 రూపాయలు చొప్పున 175 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయ కత్వంతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



**ఏలేశ్వరం మండల శాఖ**

మండల శాఖ ఆధ్వర్యంలో 112 మంది ఉపాధ్యా యుల నుండి రూ॥1,10,000/-లు విరాళములను సేకరించి మండలంలోని పారిశుధ్య, నిరుపేద కుటుం బాలను గుర్తించి దాదాపు 550 కుటుంబాలవారికి నిత్యావసర సరుకులు అందచేశారు. యం.రాంబాబు గారు సహృదయంతో రూ॥50,000/-ల విరాళంతో 400 కుటుంబాలవారికి బియ్యం, పప్పులు పంచారు.




**ప్రత్తిపాడు మండల శాఖ**

మండల శాఖ ఉపాధ్యాయుల నుండి రూ॥52 000/-లు విరాళములను సేకరించి మండ లంలోని పారిశుధ్య, మధ్యాహ్నభోజన పథకం కార్మికులు, నిరుపేద కుటుంబాలను గుర్తించి దాదాపు 300 కుటుంబాలవారికి నిత్యావసర సరుకులు 165 రూపా యలు విలువచేసే కిట్లను అందజేయడం జరిగింది. 2000 రూపాయల విలువచేసే శానిటైజర్, మాస్కులు పోలీసు, వైద్య, సచివాలయ సిబ్బందికి అందజేయడం జరిగింది.



**కిర్లంపూడి మండల శాఖ**

మండల శాఖ ఆధ్వర్యంలో 79 మంది ఉపాధ్యాయుల నుండి రూ॥28,000/-లు విరాళ ములను సేకరించి మండలంలోని పారిశుధ్య, నిరుపేద కుటుంబాలను గుర్తించి దాదాపు 80 కుటుంబాల వారికి నిత్యావసర సరుకులు 250 రూపాయలు విలువచేసే కిట్లను అందచేశారు. దాదాపు 180మంది నిరుపేదలకు రెండు రోజులపాటు అన్నదానం కార్యక్రమం నిర్వహించడమైనది. 2000 రూపాయల విలువచేసే శానిటైజర్, మాస్కులు పోలీసు, వైద్య, సచివాలయ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఆయా కార్యక్రమాలలో దాదాపు 35 మంది ఉపాధ్యాయులు పాల్గొనుట జరిగినది.




**పెద్దాపురం రూరల్ మండల శాఖ**

పెద్దాపురం రూరల్ మండల శాఖ ఆధ్వర్య ంలో 102 మంది ఉపాధ్యాయుల నుండి సేకరించి రూ॥62,250/-లు విరాళములను సేకరించి 40మంది ఉపాధ్యాయులు మండలం మొత్తం పర్య టించి ఆశాకార్యకర్తలు, ఏ.యన్.యంలు, పారిశుధ్య కార్మికులు, సచివాలయ వాలంటీర్లు, వి.ఆర్.ఓ, వి.ఆర్.ఏ, యం.ఆర్.ఓ సిబ్బంది, యం.పి.డి.ఓ సిబ్బం ది అందరకూ దాదాపు 1245 మందికి శానిటైజర్లు, మాస్కులు అందించారు.



**పిఠాపురం రూరల్ మరియు టౌన్ ఆధ్వర్యంలో...**

కరోనా లాక్‌డౌన్ సమయంలో యుటిఎఫ్ పిఠాపురం రూరల్ మరియు టౌన్ శాఖలు 99 మంది ఉపాధ్యాయుల నుండి రూ॥44,450/-లు సేకరించి పిఠాపురం పట్టణంలో ఉన్న 185 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల కిట్లు ఏప్రిల్ 15వ తేదీన స్థానిక సి.ఐ.టి.యు కార్యాలయం వద్ద పంపిణీచేసి యున్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ కమీషనర్ యస్.నాగేశ్వరారావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు పి.వి.యన్. గణేశ్వరరావు, సిహెచ్. సూరిబాబు పిఠాపురం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సరస్వతి రాజు, పాములయ్య, పట్టణఅధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి వెంకటరెడ్డి, ఆనంద్ కుమార్, ఏ.వి.ఆర్. మూర్తి, టేకుమూడి శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.



**యు.కొత్తపల్లి మండల శాఖ**

కరోనా విపత్తు సమయంలో నిరుపేదలను ఆదుకోవడానికి యు.కొత్తపల్లి మండల శాఖ 100 మంది ఉపాధ్యాయుల నుండి

రూ॥85,216/-లు విరాళాలు సేకరించి ఏప్రిల్ 30న మండలంలో గల మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు, స్కావెంజర్లకు కూరగాయలు, కిరాణా సామగ్రి పంపిణీ చేయడం జరిగింది. 200 మంది పోలీసు వారికి, హెల్త్ డిపార్ట్ మెంట్ వారికి, ఆర్టీసీ సిబ్బందికి మాస్కులు, కొబ్బరి బోండాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్. ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా సహాధ్యక్షులు చక్రవర్తి, యం.ఈ.ఓ కోటి అబ్బులు, మండల అధ్యక్షుడు జోకాప్రసాద్ ప్రధానకార్యదర్శి గీసాల రాజు, జిల్లా కార్యదర్శి పి.వి.యన్. గణేశ్వరరావు తదితరులు పాల్గొనినారు.



**తొండంగి మండలశాఖ**

తొండంగి మండలంలోని 67 మంది ఉపాధ్యాయులువిరాళాల రూపంలో ఇచ్చిన రూ॥56,224/-లతో 22 గ్రామ సచివాలయ పరిధిలోగల నిరుపేదలు, సచివాలయ పారిశుద్ధ్య కార్మికులు, యం.ఆర్.ఓ., యం.పి.డి.ఓ ఆఫీసులలో పనిచేస్తున్న దిగువస్థాయి సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. మూడువిడతలుగా 215 కుటుంబాల వారికి లబ్ది చేకూర్చారు. ఈ కార్యక్రమాలలో అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శివబాబు, సత్తిబాబులతో పాటుగా ఇతర నాయకులు, కార్యకర్తలు తోడ్పాటునందిచినారు.



**గొల్లప్రోలు మండల శాఖ**

కరోనా ఆపద సమయంలో సామాజికస్పృహ కలి గిన సంఘంగా నిరుపేదలకు సహాయం చేయడానికి గొల్లప్రోలు మండల యు.టి.ఎఫ్ సభ్యులు110 మంది నుండి రూ.34,000/-లు విరాళాలు సేకరించి మండ లంలో గొల్లప్రోలు, చేబ్రోలు, వన్నెపూడి, కొడవలి గ్రామాలలో 500 మంది నిరుపేదలకు ఆహారం (బిర్యాని) ప్యాకెట్లు అందిచడం జరిగింది. గొల్లప్రోలు పట్టణంలో 120 కుటుంబాలకు కూరగాయలు ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే కొడవలి, తాటిపర్తి, చినజగ్గంపేట గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే తండ్రి లేని పిల్లల కుటుంబాలకు వికలాంగులకు 200 రూపాయల విలువ చేసేనిత్యావసర సరుకులు ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రంలో యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి సి.హెచ్. సూరిబాబు, యుటిఎఫ్ గొల్లప్రోలు గౌరవాధ్యక్షుడు దాడి పద్మనాభం, మండల అధ్యక్షుడు జి.ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఏ.సీతారామరాజు, గంగాధర్, జి.యస్.యన్. మూర్తి, రమేష్, శంకర్ తదితరులు పాల్గొనినారు.



**తుని పట్టణశాఖ**

తుని పట్టణ పరిధిలో పనిచేస్తున్న 75 మంది ఉపాధ్యాయుల సహకారంతో వసూలైన రూ॥43,216/-లతో పట్టణంలోని 320 నిరుపేద కుటుంబాలకు కూరగాయలు, బియ్యంలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే తుని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు ఒకరోజు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో పట్టణశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రమణ, వరహాలబాబులతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**కొటనందూరు మండల శాఖ**

కోటనందూరు మండలంలో పనిచేయుచున్న 90మంది ఉపాధ్యాయులు ఇచ్చిన రూ.51,510/-లతో మండల పరిధిలో గల అన్ని గ్రామాల సచివాలయ పారిశుద్ధ్య కార్మికులకు, ఆశా కార్యకర్తలకు మరియు మధ్యాహ్నభోజన పథకం వంట కార్మికులు, నిరుపేద 300 కుటుంబాల వారికి రూ.150/- విలువ చేసే కూరగాయలు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చెల్లారావు, తాజుద్దీన్‌బాబా తదితరులు పాల్గొన్నారు.



## దేవీపట్నం మండల శాఖ

దేవీపట్నం మండలంలో 30 మంది ఉపా ధ్యాయులు రూ॥18,500/-లు విరాళాలు సేక రించి కోవిడ్-19 నేపథ్యంలో ఉపాధిలేక ఇబ్బందిపడు తున్న పేదప్రజలు 110 కుటుంబాలకు మొదటి దశ లోనూ, 200 కుటుంబాలకు రెండవ దశలో నిత్యవసర వస్తు వులు పంపిణీచేశారు. మారుమూల ప్రాంతాల యిన కచ్చులూరు, గొందూరు, సుద్దగుమ్మ గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో గౌరవ అధ్యక్షులు యం. నాగన్నదొర, ప్రధానకార్యదర్శి అరుణ్‌కుమార్, సుబ్బా రాయుడు, పి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు.




## రౌతులపూడి మండలశాఖ ఆధ్వర్యంలో....

కరోనా ప్రభావం వలన ఇబ్బందులు పడుతూ ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయం పొందని వారికి, ఏజన్సీ ప్రాంతంలో నివసిస్తున్న వారికి రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు రౌతులపూడి మండల శాఖ ఆధ్వ ర్యంలో 76 మంది ఉపాధ్యాయుల ఆర్థిక సహాయంతో రూ॥39,305/-లు సమకూర్చడమైనది. ఈ ఆర్థిక సహాయంతో రౌతులపూడి, గుమ్మరేగుల, మెరక చామవరం, లచ్చిరెడ్డిపాలెం, శృంగధార, డిజెపురం మరియు ఏజన్సీ గ్రామాలైన రాఘవపట్నం, చాకిరేవుపాలెం, మాతయ్యపేట, దబ్బాది, ముకులూరు, ధారపల్లి, గ్రామాలకు చెందిన 550 కుటుంబాలకు కూరగాయలు అందించడం, మండలంలో ఉన్న 300 మంది వాలంటీర్లకు 26 మంది ఏ.యన్.యంలకు, 86 మంది ఆశావర్కర్లకు, 59 మంది పారిశుధ్య కార్మికులకు, పోలీసు సిబ్బందికి, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి, యం.ఆర్.ఓ, యం.డి.ఓ, యం.ఈ.ఓ ఆఫీసుల సిబ్బందికి మాస్కులు 550, సబ్బులు 621, సానిటైజర్స్ 200 పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 35 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల శాఖ అధ్య క్షుడు కె.హరిబాబు, ప్రధాన కార్యదర్శి బి.లోవరాజు, గొర్రి పాటి నాగరాజు, జి.నూకరాజు, పి.రమేష్, బి.తాతబాబు, యం.శ్రీనివాస్, సీనియర్ కామ్రేడ్స్ ఆర్.వి.ఆర్.మూర్తి, కె.వి.రమణ, కె.రాంబాబు, వై. ఎల్లయ్య, జి.కృష్ణ,వై.రాజులు, రామచంద్రరావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## రంపచోడవరం మండల శాఖ

రంపచోడవరం మండలంలో 45 మంది ఉపాధ్యా యులు రూ॥29,111/-లు విరాళాలు ఇచ్చారు. రెండు విడతలుగా సుమారు 480కుటుంబాలకు 7 రకాల కూరగాయలు పంపిణీ చేశారు. మారుమూల ప్రాంతాల యిన ఆకూరు, కొయ్యలగూడెం, ఈతపల్లి, బొర్న గూడెం, గిన్నెపల్లి, బారంగి, పేరుకొండ తదితర గ్రామా లలో పేదకుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమా లలో జిల్లా కార్యదర్శి ఇ.శ్రీమణి, మండల గౌరవ అధ్యక్షులు కె.సూరిబాబు, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టాల్‌స్టాయ్, వెంగళరావు, సనాతనబాబు, రత్నకుమారి, రాజు, లింగన్న, సత్యవేణి, రాష్ట్ర కౌన్సిలర్ విల్సన్‌బాబు తదతరులు పాల్గొన్నారు.




## గంగవరం ఏజీన్సీ మండల శాఖ

గంగవరం ఏజన్సీ మండలంలో 80 మంది టీచర్స్ రూ॥48,232/- విరాళాలతో కోవిడ్ -19 కరోనా నేపథ్యంలో ఉ పాధికోల్పోయి నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలవడమైనది. మూడు విడతలుగా 600 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అనగా కాయకూరలు, కిరాణా సామాన్లు, వృద్ధులకు పండ్లు, ఓఆర్‌యస్ పాకెట్లు, 600 మాస్కులు మారుమూల గ్రామాలైన శరభవరం, లక్ష్మీపురం, నీలవరం, ఉయ్యాలమడుగు, దొరమామిడి, ఎర్రంపాలెం, బి.యస్.ఆర్. పట్నం, వడ్డి చెరువు, చినగార్లపాడు గ్రామాల్లో పంపిణీ చేశారు. పోలీసు, గ్రామసచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బందికి, చెక్‌పోష్టు స్టిందికి శానిటైజర్స్, పండ్లు, మాస్కులు, ఓఆర్‌యస్ పాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కె.కృష్ణ, ప్రధానకార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, సి.హెచ్. రామకృష్ణారెడ్డి, ఇతర నాయకులు కె.బొజ్జిదొర, సి.హెచ్. వెంకటేశ్వరరావు, యం. వెంకన్న దొర, సి.హెచ్. కృష్ణ, సి.హెచ్. శ్రీనివాస్ దొర, కె. లక్ష్మి, పి.నాగమణి పాల్గొన్నారు.



## అడ్డతీగల మండల శాఖ

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సామాజిక స్పృహలోభాగంగా కరోనా విపత్తును ఎదుర్కొంటున్న ప్రజల ఇబ్బందులకు కొంతమేరకు తొలగించే దానిలో భాగంగా అడ్డతీగల యుటిఎఫ్ మండల శాఖ 26 రోజులపాటు నిర్విరామంగా 52 మంది ఉపాధ్యాయులు

విడతవారీగా పాల్గొని, 78 మంది దాతలు సహకారంతో రూ॥1,02, 502/-లతో పాటుగా 750 కి.గ్రా. బియ్యం, 120 కిలోల పప్పు, 45కిలోల ఆయిల్ విరాళాలుగా సేకరించారు. పోలీసు, మెడికల్, ఆర్టీసి సిబ్బందికి, వాలంటీర్లకు శానిటైజర్లు, మాస్కులు, గ్లౌజులు, ఓఆర్‌యస్ పాకెట్లు, కొబ్బరి బోండాలు, పండ్లు 26 రోజులపాటు పంపిణీచేశారు. 14 రోజులపాటు 300 మంది పేదలకు, వృద్ధులకు, హాస్పిటల్‌లో ఉన్న పేషంట్లకు, విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రెండు కూరలు, గుడ్డు సాంబార్‌తో భోజనం పంపిణీ చేయడం జరిగింది. బస్సు సౌకర్యంలేని మారుమూల ప్రాంతాలలో 600 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఇతర మండలాలకు బదిలీపై వెళ్లినప్పటికీ ఈ మండలంపై అభిమానంతో కె.ఉమాశంకర్, వై. గవర్రాజు, పి. గంగాధర్‌రెడ్డి, బుజ్జిరెడ్డి, కె. సత్యవతి, పి.బాలబ్బాయి లాంటి ఉపాధ్యాయులు పూర్తి సహకారం అందించారు.

ఈ కార్యక్రమాలలో అధ్యక్షులు ఎల్. మద్దిరెడ్డి, ప్రధానకార్యదర్శి తేజారావు, నూకరాజు, అబ్బాయిరెడ్డి, వై. గవర్రాజు, యస్. సూర్యనారాయణమూర్తి, యస్. ప్రసాద్, యస్. చిన్నిబాబుదొర, సిహెచ్. లోవరాజు, సిహెచ్. నాగేశ్వరరావు, బి.దేవుడు, కరుణశ్రీ , కె. చిన్నారావు, జి కమలరత్నం తదితరులు పాల్గొన్నారు.




**రాజవొమ్మంగి మండల శాఖ**

రాజవొమ్మంగి మండలంలోని 42 మంది ఉపాధ్యాయులు రూ.50,200/-లు విరాళాలు ఇచ్చారు. 250 కుటుంబాలకు నాగుల కొండ పరివాహక ప్రాంతంలో కేశవరం, పూదేడు, పావెల్లి, కిన్నెర్ల, లోదొడ్డి తదితర గ్రామాలలో లాక్‌డౌన్ సందర్భంగా ఉపాధికోల్పోయిన వారికి నిత్యావసర సరుకులు, కూరగాలయల కిట్స్ అందించినారు. అలాగే పోలీస్, వైద్య, పారిశుద్ధ్య సిబ్బం దికి మాస్కులు, వాటర్ బాటిల్స్, పండ్లు, ఓఆర్‌యస్ పాకెట్లు పంచడమైనది. ఈ కార్యక్రమాలలో మండల ప్రధాన కార్యదర్శి యస్. రాజబాబు, అధ్యక్షులు ఉదయ్, మండల ప్రధాన నాయకులు శ్రీరామ్, రమణ, పైడిమల్లు రవి, చంటబాబు, ఆగూరీ తదితరులు పాల్గొన్నారు.



**అమలాపురం పట్టణశాఖ**

కరోనా విపత్తు నేపధ్యంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అమలాపురం పట్టణశాఖ 67 మంది ఉపాధ్యాయుల నుండి రూ.66,022/-లు విరాళాలు సేకరించడమైనది. అమలాపురం పట్టణంలోని నిరు పేదలైన 200 మందికి యం.ఎల్.సి ఐ. వెంకటేశ్వరరావు (ఐ.వి)గారి ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లు పంపిణీ చేయడమైనది. నిరుపేదలైన 30 మంది కు టుంబాలకు నిత్యావసర వస్తువులు అందించడమైనది. పారిశుద్ధ్య కార్మికులు, పోలీసు సిబ్బందికి, పత్రికా విలేఖరులకు 400 మాస్కులు, శానిటైజర్లు అందించడమైనది. మున్సిపాలిటీలోని మధ్యాహ్నభోజన పథకం వర్కర్లకి నిత్యావసర వస్తువులు మరియు వలస కార్మి కుల 30 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందిం చినారు. ఈ కార్యక్రమాలలో అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు డి.దుర్గారావు, యన్.వి.రమణ, రాష్ట్ర కౌన్సిలర్ పి.యన్. శిరోమణి, యం. వెంకటేశ్వరరావు, బి.యన్. వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాస్, యన్. గంగరాజు, కె. వెంకటేశ్వర్లు, బి.రామకృష్ణ, సిఐటియు నుండి కారెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



**కాకినాడ నగరశాఖ**

కరోనా బాధితులకు సహాయం కోసం మునిసిపాలిటీ పరిధిలో పనిచేసస్తున్న మునిసిపల్ ఉపాధ్యాయులు 147 మంది నుండి రూ॥1,27,122/-లు, ఎయిడెడ్ ఉపాధ్యాయులు 15మంది నుండి రూ॥14,517/-లు, ప్రభుత్వ ఉపాధ్యాయుల నుండి రూ॥2000/-లు, ఇతరుల నుండి రూ॥500/-లు మొత్తం రూ॥1,48,639/-లు విరాళాలు సేకరించినారు. వాటితో ఉపాధి కోల్పోయిన కార్మికులకు, పేద విద్యార్థుల తల్లిదండ్రులకు, వయోవృద్ధులకు, నిరుపేద బ్రాహ్మణులకు, దివ్యాంగులకు 7 విడతలుగా సహాయాన్ని అందించారు. సుమారు 500 మంది కుటుంబాలను ఆదుకుని యుటిఎఫ్ ద్వారా పేదలకు కొంత ఉపశమనం కలిగించారు.



యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ సీనియర్ నాయకులు కె.సత్తిరాజు సిఐటియు నాయకులు పలివెల వీరబాబు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి

బి.ధర్మరాజు, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.వి.రమణ, కాకినాడ నగరశాఖ గౌరవాధ్యక్షులు పాలెపు బాబ్జి, అధ్యక్షులు కె.సువర్ణరాజు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. ఆశీర్వాదం, కోశాధికారి కె.యం.కెమూర్తి, ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.బి.యస్. ఇమ్మాన్యుయేల్, సహాధ్యక్షులు వై.సుభద్ర, మీసాల వెంకటేశ్వరరావు, చల్లగుళ్ల సుబ్బారావు, జోగా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



**రాజమహేంద్రవరం నగరశాఖ**

లాక్‌డౌన్ కారణంగా ఉపాధిలేని పేదలకు, వలస కార్మికులకు సహాయక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా విరాళాలుగా 28,594 రూపాయలు అందించారు. ఈ విరాళంతో రెండు దఫాలుగా కొంతమూరు సమీపంలో జంగం కాలనీ, వల్లభ గణపతి గుడి సమీపంలో 110 కుటుంబాలకు నిత్యవసర సరుకులు కిట్‌లు మరియు లాలాచెరువు సమీపంలో 50 కుటుంబాలకు, క్వారీపేట సమీపంలో దేరాలలో నివసస్తున్న 50 వలస కార్మిక కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కార్యదర్శి రూపస్‌రావు, నగర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బారావు, బాలసుంకయ్య, శివాజీ, అలీమ్, రవిబాబు, పద్మారావు, విక్టర్, కె.వి.వి.సత్యనారాయణ, బాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




**మండపేట పట్టణశాఖ**

మండపేట పట్టణం నందలి యుటిఎఫ్ సభ్యుల సహకారంతో కరోనా వైరస్ కారణంగా లాక్‌డౌన్ వల్ల ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో నిరుపేద కుటుంబాల వారికి నిత్యావసర సరుకులు, కూరగాయల పంపిణీ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ గౌరవ ఉప ముఖ్యంమంత్రివర్యులు, రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్‌గారు ఆరంభించినారు. అనంతరము మున్సిపల్ పాఠశాలల్లో పనిచేసే ఆయాలు, మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు, పట్టణంలో గల నిరుపేదలకు సుమారు 260 కుటుంబాలవారికి నిత్యావసర సరుకులు, కూరగాయలతో కూడిన కిట్లను అందజేసినారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమీషనర్ టి.రామ్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి.వి.రాఘవులు, జిల్లా అధ్యక్షులు యస్.జ్యోతిబసు, మండల అధ్యక్షులు కొవ్వూరి గోపాలకృష్ణారెడ్డి, ప్రధాన బాధ్యులు యం. శ్రీనివాస్, సిఐటియు నాకులు కె. కృష్ణవేణి, పి.రామచంద్రారెడ్డి, కె.సత్తిబాబు, వి.లక్ష్మి, జి.రాజు, బి.రాజేంద్ర, కె.వి.రెడ్డి, పివిఎల్.నెనస మూర్తి, కె.సత్యనారాయణరాజు, జి.సౌభాగ్యలక్ష్మి, బి. సుబ్బాయమ్మ, వైఎస్ఆర్ సిపి నాయకులు వి.పట్టాభిరామయ్యచౌదరి, శ్రీరెడ్డి రాజబాబు, కర్రి జయశ్రీ, బాపిరాజు, పొతంశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**రామచంద్రపురం మండల శాఖ**

రామచంద్రపురం మండల శాఖ ఆధ్వర్యంలో సామాజికస్పృహలో భాగంగా సేకరించిన విరాళాలు రూ॥49,900/-లు. దాదాపు 370 నిరుపేద విద్యార్థుల కుటుంబాలను గుర్తించి వారికి ఏడురకాల కూరగాయలతో కిట్లను అందజేయడం జరిగింది. 150 శానిటైజర్లు, గ్లౌజులు, మాస్కులు పోలీస్, వైద్య, గ్రామపంచాయితీ వాలంటీర్లకు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాల నిర్వహణలో మండలం నుండి 30 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**పెద్దాపురం పట్టణ శాఖ**

పెద్దాపురం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నుండి సేకరించిన రూ॥35,500/-లు విరాళములను 7విడతలుగా కార్యక్రమాలు నిర్వహించడమైనది. 480 మంది సచివాలయ, మున్సిపల్ సిబ్బందికి సేఫ్టీ కిట్స్ అందిచడం జరిగింది. 490 మంది పేదలకు ఆహారప్యాకెట్లను అందజేశారు. పాఠశాలల్లోని ఆయాలు, మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు గుడ్లు, కూరగాయలు పంపిణీ చేశారు. పోలీసు, వైద్య సిబ్బందికి దాదాపు 5000 రూపాయల

విలువ కలిగిన శానిటైజర్‌లను అందజేయడమైనది. సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు 180 మందికి 6000 రూపాయల విలువగల కూరగాయ లను అందజేయడమైనది. ఆయా కార్యక్రమాలలో దాదాపు 38 మంది ఉపాధ్యాయులు యాక్టివ్ పార్ట్ తీసుకోవడమైనది.



**సామర్లకోట పట్టణ శాఖ**

సామర్లకోట పట్టణ శాఖ ఆధ్వర్యంలో 77 మంది ఉపాధ్యాయుల నుండి సేకరించిన రూ॥51, 877/-లు విరాళములను మున్సిపాలిటిలోని 780 నిరుపేద కుటుంబాలు, మున్సిపల్ కార్మికుల కుటుంబా లకు నిత్యావసర వస్తువులను, కూరగాయలను అంద చేశారు. పట్టణ నాయకత్వంతోపాటుగా దాదాపు 35 మంది ఉపా ధ్యాయులు ఈ సేవాకార్యక్రమాలలో పాల్గొన్నారు.




**తుని మండలశాఖ ఆధ్వర్యములో....**

తుని మండలంలోని 74 మంది ఉపాధ్యాయులు విరాళాల రూపంలో సమకూర్చిన రూ॥62,166/-లతో రెండు విడతలుగా ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గుర్తించిన పేదవారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ నిత్యావసర సరుకుల సంచి విలువ సుమారు రూ.300/-లు చేస్తుందనీ 220 కుటుంబాలకు సహాయం అందించామని ఆ శాఖ బాధ్యులు వరహాలబాబు మరియు సాంబశివరావుగార్లు తెలియజేశారు.




**చింతూరు మండల శాఖ**

యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపులో భాగంగా చింతూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వలస గిరిజన గ్రామాలు కొత్తకొత్తూరు, మద్దూరులకు చెందిన 130 కుటుంబాలకు 11 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. 100 కుటుంబాలకు చెందిన బాలికలకు నాప్కిన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పండా కిష్టయ్య, మండల అధ్యక్షులు కె. భాస్కర్, కె.భీమయ్య, యం. కవిత,కె. తులసి, వి. సుజాత, యం. భీమయ్య, బి.ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



**కూనవరం మండలములో....**

యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో మొదటి విడత లాక్‌డౌన్ వలన నిత్యావసర సరుకులు కొనుక్కోవడానికి బయటకు రాని పేదవాళ్లకు 9 రకాల నిత్యావసర సరుకులను మెట్టరామవరం, పాలగూడెం గ్రామాలకు పంపిణీ చేయడం జరిగింది. రెండవ విడత నిత్యావసర సరుకులను కూటూరు పంచాయితీ పరిధిలో ఉన్న కారుమానుకొండ, గబ్బిలాళ్లగొంది గ్రామాలకు చెందిన కొండరెడ్డి గ్రామాలకు సంబందించిన 80 కుటుంబాలకు 9 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. మూడో విడత నిత్యావసర సరుకులను భైరవిపట్నం గ్రామాలకు చెందిన 15 కొండరెడ్డి ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, ఐటిడిఏ సబ్ కమిటీ కన్వీనర్ యు. వెంకట నారాయణ, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాస్, పి.కన్నారావు, నాయకులు టి.సుబ్బారావు, యం.రాంబాబు, ఎ.నాగేశ్వరరావు,యం.భీమయ్య, రవితేజ, వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.



**వి.ఆర్.పురం మండల శాఖ**

ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ వలన వైరస్ నిరోధానికి భారత ప్రభుత్వం అకస్మాత్తుగా లాకడౌన్ దేశమంతటా విధించడం జరిగింది. యు.టి.ఎఫ్, వి.ఆర్.పురం మండల కమిటీ ఆధ్వర్యంలో 9 రకాల నిత్యావసర సరుకులను కొండరెడ్డి గ్రామాలైన కల్తనూరు, వీరపకుంటలకు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే శ్రీ సున్నం రాజయ్య, మాజీ యం.పి.టిసి కారం శిరమయ్యల చేతుల మీదుగా 130

కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యస్. నాగేశ్వరరావు, మండల అధ్యక్ష, ప్రధానకార్య దర్శులు కె. వెంకటేశ్వర్లు, ఎన్.జగదీశ్, ఎన్. రామకృష్ణ, యస్. అజయ్‌కుమార్, ఎస్.నాగేశ్వరరావు, యన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




**ఎటపాక మండల శాఖ**

కరోనా లాక్‌డౌన్ వలన బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా పిలుపుల మేరకు ఎటపాక మండల శాఖ ఉపాధ్యాయుల నుండి విరాళాలను సేకరించి అటవీ ప్రాంతంలో కూలిపనులు దొరకక నిత్యావసరాలకు ఇబ్బంది పడుతున్న గిరిజన కుటుంబాలవారికి మొదటిదఫాగా13 రకాల సరుకులను 62 కుటుంబాల వారికి పంచడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పండా కిష్టయ్య, జిల్లా కార్యదర్శి యస్. నాగేశ్వరరావు(సోనా), గిరిజన సంక్షేమం సబ్‌కమిటీ కన్వీనర్ యు.వెంకట నారాయణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు కాటం హరినాథ్, కె. ప్రభాకర్, బి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొనడమైనది.





**మామిడి కుదురులో ఏవిఎస్ వర్ధంతి**




**రాజోలులో ఏవిఎస్ వర్ధంతి**

**శివకోడూరులో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు పర్యటన**



సగం జీతం లో సగం విరాళం

తూర్పు గోదావరి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాదరావు ప్రభుత్వం వారు ఇచ్చిన సగం జీతం లో సగం పైబడి జీతాన్ని సుమారు 26,300/- వివిధ మండలాల్లో కరోనా బాధితులకు సహాయ కార్యక్రమాలకు విరాళాలు అందించారు. ముందుగానే జిల్లాలో వత్సవాయి సూర్య నారాయణ రాజు గారి వర్ధంతి (26-3-20) సందర్భంగా తన సొంత నిధులతో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, శానిటైజర్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె యస్ యస్ ప్రసాద్ గారు, రాష్ట్ర కార్యదర్శి వర్మ గారు చేతులు మీదుగా అందజేసిరి. తదుపరి రాష్ట్ర, జిల్లా నాయకత్వం పిలుపు మేరకు జిల్లాలో 11మండలాలకు తన ఆర్థిక సహకారం అందించుట ద్వారా కొన్ని లక్షల రూపాయలు ఆయా శాఖలు విరాళాలు సేకరించి, కొన్ని వేల కుటుంబాలను ఆదుకొన్నారు



ఈయన సహకారం అందించిన శాఖలు 1.అడ్డతీగల-4000/- 2. కాజులూరు-2,000/- 3.ప్రత్తిపాడు-2000/- 4.రంపచోడవరం-2000/- 5.కాకినాడ రూరల్-1000/- 6.కరప-1000/- 7.సామర్లకోట-1000/- 8.పెదపూడి-1000/- 9.కూనవరం-1000/- 10. గంగవరం-1000/- 11.రాజవొమ్మంగి-2000/- 12. పిఠాపురం-500/- 13.జెవివి -1000/- 14. ఇతర ప్రజా సంఘాలు -2500/ 15. మీనా అనాధ ఆశ్రమం-1000/- ఇలా పలు విధాలుగా సహకారం అందించిన ప్రసాదరావు ని జిల్లా నాయకులు అభినందించారు



**అనాధ ఆశ్రమం కాకినాడ లో వృద్ధులకు సబ్బులు పంపిణీ**



**వి.యస్.ఆర్ వర్ధంతి సందర్భంగా**

పంచాయతీ కార్మికులకు ఐ.ప్రసాదరావు సమకూర్చిన శానిటైజర్స్, సబ్బులు పంపిణీ చేస్తున్న రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్. ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ

# మే డే ఉత్సవాలు



అయినవిల్లి



అలుమూరు



అమలాపురం



అనపర్తి




బిక్కవోలు



గంగవరం



గోకవరం



గొల్లప్రోలు



ఐ.పోలవరం



కె.గంగవరం



కపిలేశ్వరం



కాట్రేనికోన



కిర్లంపూడి



కోరుకొండ



కోటనందూరు



కొత్తపేట



కూనవరం



మలికిపూరం



మామిడికుదురు



ముమ్మిడివరం



పి.గన్నవరం




రాజమండ్రి



రంపచోడవరం



రాజోలు



రౌతులపూడి



సఖినేటిపల్లి



తొండంగి



యు.కొత్తపల్లి



వి.ఆర్.పురం



అడ్డతీగల

## రామిరెడ్డి గారి 4వ వర్ధంతి కార్యక్రమాలు



ఆత్రేయపురం



గోకవరం



ఐ.పోలవరం



కోరుకొండ



కొత్తపేట



రాజమండ్రి



రాజోలు



రావులపాలెం



తాళ్లరేవు




మూమిడి కూదురులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కాకినాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం










రాజోలులో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు పర్యటన